మెయిన్
# టీ-మీడియా
సామాజికం.. ప్రజల పక్షం...
సంపుటి : 8
సంచిక : 66
పేజీలు : 3
బుధవారం 24.09.2025
GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in
ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

## జూరాలకు భారీగా వరద


### 42 గేట్లు ఎత్తివేత



**టీమీడియా, సెప్టెంబర్ 23,జూరాల:** జోగులాంబ గద్వాల జిల్లాలోని జూరాల ప్రాజెక్టుకు భారీగా వరద వస్తున్నది. ఎగువన వర్షాలు, జలాశయాల నుంచి నీటిని విడుదల చేయడంతో జూరాలకు 3.42 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తున్నది. దీంతో అధికారులు 42 గేట్లు ఎత్తి 3.16 లక్షల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 318.51 మీటర్లు. గరిష్ట నీటి నిల్వ సామర్థ్యం 9.657 టీఎంసీలు. ప్రస్తుతం 8.790 టీఎంసీలు ఉన్నది.ఇక శ్రీశైలం నుంచి నాగార్జున సాగర్‌కు వరద కొనసాగుతున్నది. ప్రాజెక్టుకు 3లక్షల57 వేల 333 క్యూసెక్కుల వరద వస్తున్నది. దీంతో అధికారులు 10 గేట్లను 5 అడుగుల మేర, 16 గేట్లను 10 అగుడుల మేర ఎత్తి అతే మొత్తంలో నీటిని విడుదల చేస్తున్నారు. ఎడమ, కుడి విద్యుత్ ప్లాంట్లలో కరెంటు ఉత్పత్తి కొనసాగుతున్నది. సాగర్ పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు కాగా ప్రస్తుతం 586.70 అడుగులు ఉన్నది. ప్రాజెక్టులో మొత్తం 312 టీఎంసీల నీటిని నిల్వ చేయవచ్చు. ఇప్పుడు 303.94 టీఎంసీలు నిల్వ ఉన్నాయి.

# నకిలీ పాస్ పుస్తకాలతో బురిడీ


ప్రధాన నింధితుడు


నందమూరి లక్ష్మణరావు

- నిందితులు ఉమ్మడి ఖమ్మం నివాసులు
- ప్రింట్‌లో జర్నలిస్ట్ కీలక పాత్ర

**టీ మీడియా, సెప్టెంబర్ 23, ప్రత్యేక ప్రతినిధి:** తెలంగాణ లో భూమికి చెందిన నకిలీ పాస్ పుస్తకాలు వ్యావహారం బైట పడింది.మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రాతినిధ్యం వహించే కూసుమంచి మండలం జక్కేపల్లి కి చెందిన వ్యక్తి ప్రధాన నిందితుడుగా ఉన్నాడు.పుస్తకాల ప్రింట్ లో బద్రాద్రి కొత్త గూడెం జిల్లా సారపాకకు చెందిన జర్నలిస్ట్ కీలక పాత్ర అనేది తెలుస్తోంది. ధరణి కంటే ముందే వ్యవహారం మొదలు పెట్టినట్లు సమాచారం. వీరు గత ప్రభుత్వ కాలం లో అక్రమానికి తెర లేపి తెలుగు రాష్ట్రాల లో నకిలీ కార్యకలా పాలు చేసి కోట్లు దండు కొన్నట్లు తెలిసింది. మంత్రి పొంగులేటి దృష్టికి విషయం రావడం ఆయన సీరియస్ కావడం తో పోలీస్ లు మంగళవారం కొంతమంది ని కూసుమంచి లో అరెస్ట్ చేసి రిమాండ్ చేసారు.వివరల్లోకి పోతే...

కూసుమంచి మండలంలోని జక్కేపల్లి వాసితో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన వారు, సచివాలయ ఉద్యోగిగా చెప్పుకొన్న వ్యక్తి ముఠాగా ఏర్పడి కొన్నేళ్లుగా ఈ దందా చేస్తున్నట్లు తెలిసింది.మొదట కొన్ని డబ్బులు వసూలు చేసి కలర్ ప్రింటర్‌తో ముద్రించిన నకిలీ పాసు పుస్తకం రైతులకు అంటగట్టేవారు. దానిపై ఖాతా సంఖ్యలు, సర్వే నంబర్లతో పాటు ఫొటో ముద్రించి ఉండటంతో అసలుదేనని రైతులు నమ్మారు. ఇలా ఎకరాకు రూ.5 లక్షల చొప్పున మూడు, నాలుగేళ్లుగా రూ.కోట్లు వసూలు చేసినట్లు తెలుస్తోంది. ఇతర భూముల కంటే వీటి ధర తక్కువ చెప్పడం, దాంతోపాటు పాసు పుస్తకాలు ఇవ్వడంతో రైతులు సై అన్నారు. దీంతో విడతలుగా చెల్లించి పాస్ పుస్తకాలు తీసుకున్నారు.జక్కేపల్లికి చెందిన ఒక రైతుకు అదే గ్రామానికి చెందిన ఓ వ్యక్తి పట్టాదారు పాసుపుస్తకం ఇప్పిస్తానని ఆశ చూపాడు. సీసీఎల్‌ఏ విభాగంలో పని చేస్తున్న వ్యక్తి తనకు తెలుసంటూ రూ.13.50 లక్షలకు ఒప్పందం కుదుర్చుకున్నాడు. రెండు విడతల్లో రూ.5 లక్షలు తీసుకున్నాడు. ఇలా చాలామంది నుంచి డబ్బులు వసూలు చేశారు. వారు ఇచ్చిన పాసుపుస్తకాలు నిజమైనవేనని నమ్మిన రైతులు ఇటీవల భూభారతి వెబ్‌సైట్‌లో వివరాలు వెతకటం ప్రారంభించారు. ఆన్‌లైన్‌లో కనిపించకపోవటంతో మోసపోయినట్లు తెలుసుకున్నారు.



### మంత్రి పొంగులేటి దృష్టికి

నకిలీ పాసుపుస్తకాల వ్యవహారాన్ని ఇటీవల జక్కేపల్లి గ్రామస్థులు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. దీంతో నాయకులని, అనుచరులని చూడొద్దని ఎవరున్నా రిమాండ్ చేయాలంటూ కూసుమంచి పోలీసులను మంత్రి ఆదేశించినట్లు తెలిసింది. దీంతో ఖమ్మం గ్రామీణ ఏసీపీ తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో కూసుమంచి సీఐ సంజీవ్, ఎస్సై నాగరాజు దర్యాప్తు ముమ్మరం చేశారు. జక్కేపల్లి వాసితో పాటు బయ్యారం, పాల్వంచ,సారపాకకుచెందిన నలుగురు అనుమానితులను అదుపులోకి తీసుకుని వారి నుంచి కలర్‌ప్రింటర్‌న స్వాధీనపరచుకున్నట్లు మాచారం. నాగర్‌కర్నూల్‌కు చెందిన ఒక రైతు రూ.50 లక్షలు ఇచ్చాడు. ఇటీవల తనను ముఠా నాయకుడికి పరిచయం చేసిన మధ్యవర్తి ఇంటికొచ్చి డబ్బు తిరిగివ్వాలని గొడవకు చేశారు.ఘట్‌కేసర్‌కు చెందిన మరో వ్యక్తి రూ.46 లక్షలు ఇచ్చినట్లు సమాచారం. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు చెందిన బాధితులు జక్కేపల్లికి వచ్చి ఆరా తీస్తుండటంతో నకిలీ పాసుపుస్తకాల వ్యవహారం బట్టబయలైంది. నీ అదే గ్రామానికి చెందిన ఆరుగురు బాధితులు రూ.లక్షలు ఇచ్చి మోసపోయినట్లు సమాచారం.

# గనుల రాయల్టీ ప్రైవేటుకు

- వసూళ్లను దక్కించుకున్న ఎఎంఆర్
- రూ.1130 కోట్లకు టెండర్

3లో..



# చికిత్స తీసుకోలేక ఇంటికి రాలేక...

## వ్యాధులు బారిన పడినా అక్కడే

### గల్ఫ్ కార్మికులపై 'సెస్' సర్వే


2లో..



# ఆయుధాలు అప్పగించాలి..

3లో..

# గద్దెల పునఃనిర్మాణం నా అదృష్టం



- సీఎం రేవంత్ రెడ్డి
- పూజారులు, పెద్దలతో సమీక్ష

**టీమీడియా, సెప్టెంబర్ 23,ములుగు బ్యూరో :** అసలైన అభివృద్ధి అంటే గిరిజనుల జీవనస్థితి మెరుగుపరచడమేనని సీఎం రేవంత్? రెడ్డి అన్నారు. గిరిజనులకు అదనంగా 22 వేల ఇందిరమ్మ ఇళ్లను కేటాయించామని అని తెలిపారు. దశాబ్దాలపాటు గిరిజనులకు అన్యాయం జరిగిందని, తాము సరిదిద్దాలని భావించామని ఆయన పేర్కొన్నారు. అందుకే ప్రభుత్వం, పాలనలో గిరిజన బిడ్డలకు ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నట్లు వెల్లడించారు.సమ్మక్క-సారలమ్మ గద్దెల పునఃనిర్మాణం అవకాశం దక్కడం తన అదృష్టంగా భావిస్తున్నట్లు సీఎం రేవంత్? రెడ్డి తెలిపారు. నిధుల కోసం గతంలో సీతక్క ఇచ్చిన వినతిపత్రాలను అప్పటి ప్రభుత్వం పట్టించుకోలేదని, ఇప్పుడు సీతక్క నిధులు ఇవ్వటం కాదు ఆ దస్త్రాలపై ఆమె సంతకం పెడుతోందని వెల్లడించారు. గతంలో అభివృద్ధి గురించి నేతలను అడగటమే గగనమైన పరిస్థితి ఉండేదని, నిధులు అడిగితే ఏదో భిక్షం ఇస్తున్నట్లు వ్యవహరించేవారని ఆవేదన వ్యక్తం చేశారు. అభివృద్ధి అంటే అద్దాల మేడలు, గోడలు మాత్రమే కాదన్న సీఎం రాతి కట్టడాలు కూడా వందల ఏళ్లు నిలబడి ఉంటాయని అన్నారు.

### రామప్ప ఆలయం స్ఫూర్తిగా

పాలంపేటలోని రామప్ప ఆలయం స్ఫూర్తిగా మేడారంలో కూడా రాతి కట్టడాలు నిర్మించాలని నిర్ణయించినట్లు సీఎం రేవంత్? రెడ్డి తెలిపారు. రాతి కట్టడమైతేనే సమ్మక్క- సారలమ్మల కీర్తి మరో వెయ్యేళ్లు కూడా కనిపిస్తుందని అన్నారు. మాల వేసుకున్నంత అకుంఠిత దీక్ష వందరోజుల్లోనే పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. కుంభమేళాకు వేల కోట్లు ఇచ్చే కేంద్రప్రభుత్వం మేడారం జాతరకు ఎందుకు ఇవ్వట్లేదు? అని బహిరంగ సభలో ప్రశ్నించారు.ఉత్తర్‌ప్రదేశ్‌లోని ఆలయాలు మాత్రమే కాదు సమ్మక్క-సారలమ్మ ఆలయం వైపు కూడా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఆదివాసీలు దేశానికి మూలవాసులని తెలిపారు. పోరాటానికి, పౌరుషానికి స్ఫూర్తి సమ్మక్క, సారలమ్మలు అని గుర్తుచేశారు. ఫిబ్రవరి 6, 2023న మేడారం నుంచే తన పాదయాత్ర మొదలుపెట్టానని రేవంత్? చెప్పారు. సమ్మక్క-సారలమ్మ ఆశీర్వాదంతో ప్రజాప్రభుత్వం ఏర్పడిందని, శాశ్వత ప్రాతిపదికన ఆలయాన్ని అభివృద్ధి చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు.



### రాతి కట్టడాలతోనే నిర్మాణాలు

మేడారం ఆలయ అభివృద్ధిపై స్థానికుల అభిప్రాయాలు తీసుకునేందుకే ఇక్కడికి వచ్చానని, 100 రోజుల్లో పనులు మొత్తం పూర్తయ్యేలా అధికారులు చూడాలని సీఎం రేవంత్? రెడ్డి ఆదేశించారు. రాతి కట్టడాలతోనే నిర్మాణాలు ఉండేలా డిజైన్లు రూపొందించామని, ప్రకృతి వైపరీత్యాలను తట్టుకునేలా నిర్మాణాలకు రూపకల్పన చేసినట్లు తెలిపారు. జంపన్నవాగులో నీరు నిల్వ ఉండేలా ప్రణాళికలు రూపొందించాలని, రాబోయే వందరోజులు నిష్ఠతో పనులు పూర్తి చేయాలని అన్నారు. మేడారం ఆలయ అభివృద్ధిపై సమీక్షించిన సీఎం గద్దెల విస్తరణ డిజైన్లను ఆవిష్కరించారు. ప్రణాళిక, డిజైన్లను పూజారులు, ఆదివాసీ సంఘాలకు అధికారులు వివరించారు.

### బంగారం సమర్పించిన సీఎం

అంతకు ముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వనదేవతలైన సమ్మక్క-సారలమ్మ అమ్మవార్ల గద్దెలను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా సీఎం అమ్మవార్లకు 68 కిలోల నిలువెత్తు బంగారం సమర్పించారు. అనంతరం మొక్కులు చెల్లించుకున్నారు. ఈ పర్యటనలో సీఎంతో పాటు మంత్రులు సీతక్క, కొండా సురేఖ, అడ్లూరి లక్ష్మణ్?, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తదితరులు ఉన్నారు.

### గద్దెల విస్తరణ, మార్పుల సూచనలు

మేడారం ఆలయ అభివృద్ధి పనులపై అధికారులు, పూజారులతో సీఎం సమీక్ష నిర్వహించారు. గద్దెల విస్తరణ, దేవస్థాన అభివృద్ధి ప్రణాళికలపై పూజారులతో రేవంత్? రెడ్డి మాట్లాడారు. ఆదివాసీ సంఘాల ప్రతినిధులు, పూజారుల అభిప్రాయాలు తెలుసుకున్నారు. మార్పుల డిజైన్, గద్దెల విస్తరణకు తుది సూచనలు చేశారు. చర్చల అనంతరం అభివృద్ధి పనుల డిజిటల్ ప్లాన్‌ను సీఎం విడుదల చేశారు. సమీక్ష అనంతరం అక్కడే జరిగిన బహిరంగసభలో పాల్గొని ప్రసంగించారు. మహా జాతర నాటికి అభివృద్ధి పనులు పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించింది.

# చికిత్స తీసుకోలేక ఇంటికి రాలేక...

## వ్యాధులు బారిన పడినా అక్కడే

### గల్ఫ్ కార్మికులపై 'సెస్' సర్వే



**మీడియా, సెప్టెంబర్ 23, కరీంనగర్ :**
గల్ఫ్ దేశాలైనటువంటి యూఏఈ, సౌదీ అరేబియా, బహ్రెయిన్, ఖతర్, కువైట్, ఒమన్, ఇరాక్ దేశాల్లో ఉమ్మడి జిల్లాకు చెందినటువంటి సుమారు 3.50 లక్షల మంది ఉన్నారు. ఇందులో వివిధ వ్యాధుల బారిన పడుతున్న వారి సంఖ్య 57 శాతానికి పైగా ఉంటుందని సెంటర్ ఫర్ ఎకనామిక్ అండ్ సోషల్ స్టడీస్(సెస్) సర్వేలో తేలింది. సంస్థకు చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ విజయ్ కొర్రా ఆధ్వర్యంలో రాష్ట్రంలోని పలు గ్రామాలు, యూఏఈలోని కంపెనీల్లో గల్ఫ్ కార్మికుల ఆరోగ్య స్థితిగతులపై సర్వే నిర్వహించారు. తాము అనారోగ్యంతో బాధ పడుతున్నామని జగిత్యాల జిల్లాకు చెందినటువంటి 11.4 శాతం మంది వెల్లడించారు. అదే స్థాయిలో రాజన్న సిరిసిల్ల జిల్లా వలసజీవులుంటారని ఓ అంచనా.

**విమానంలోనే గుండెపోటుతో ..**
కోరుట్లకు చెందిన శ్రీరాముల శ్రీధర్(46) సౌదీ అరేబియా నుంచి ఇటీవల ఫ్యామిలీ మెంబర్లకు ఫోన్ చేసి ఇంటికి వస్తున్నానని చెప్పారు. అతడి కోసం ఎదురుచూస్తున్న క్రమంలో విమానంలోనే ఆయన గుండెపోటుతో కన్నుమూశారని తెలిసి భార్య, ఇద్దరు కూతుళ్లు కన్నీరుమున్నీరుగా విలపించారు.

**చికిత్స తీసుకోలేక ఇంటికి రాలేక**
ఇంట్లో ఆర్థిక పరిస్థితులు అనుకూలించక పోవడంతో గల్ఫ్ వెళ్తున్న కార్మికులుఒంటరి జీవితంతో మానసికంగా కుంగిపోతున్నారు. సంబంధిత కంపెనీ యాజమాన్యాలు ఆరోగ్య బీమా లాంటివి వర్తింపజేయక, ప్రైవేటు వైద్యానికి నోచుకోలేక, వ్యాధుల బారిన పడినప్పటికీ అక్కడే ఉండిపోతున్నారు. అనారోగ్య బాధితుల్లో 90 శాతానికి పైగా చికిత్సకు నోచుకోవడం లేదని పలు సర్వేలు చెబుతున్నాయి. అక్కడే మందులు కొనుక్కోవడం, లేదంటే స్వదేశం నుంచి వచ్చేవారితో తెప్పించుకోవడమనేది పరిపాటిగా మారింది.

**దుబాయి ఆసుపత్రిలో నాగరాజు**
బోయినపల్లి మండలంలోని రత్నంపేటకు చెందిన ఎదురుగట్ల నాగరాజు దుబాయిలో ప్రైవేటు జాబ్? చేసుకుంటూ పక్షవాతానికి గురయ్యారు. కంపెనీ తరఫున హాస్పిటల్?లో చేర్పించి శస్త్రచికిత్స చేయించారు. పక్షవాతానికి గురైన నాగరాజు కుటుంబ సభ్యుల సమక్షంలో త్వరగా కోలుకుంటారని కంపెనీ వారు స్వగ్రామానికి పంపారు. దుబాయిలోని ఎమిరేట్స్ తెలంగాణ కల్చరల్ అసోసియేషన్ వారు నాగరాజు కుటుంబానికి గత నెలలో రూ.50 వేల ఆర్థిక సాయం కూడా అందజేశారు. మల్లాపూర్ మండలానికి చెందిన పోపుల నరేశ్(23) అనే వ్యక్తి ఉపాధి కోసం బహ్రెయిన్ వెళ్లారు. మే నెలలో తీవ్ర అనారోగ్యంతో అక్కడే మృత్యువాత పడటం కుటుంబ సభ్యులకు తీరని శోకాన్ని మిగిల్చింది.

**మృతుల్లో ఉమ్మడి జిల్లావాసులే అధికం**
గల్ఫ్ దేశాల్లో భవన నిర్మాణ రంగంలో 48 డిగ్రీలకు పైగా ఎండలో పని చేస్తూ కార్మికులు తీవ్ర డీ హైడ్రేషన్‌కు గురవుతున్నారు. చర్మ, శ్వాస సంబంధిత, వెన్ను, రక్తపోటు, కీళ్ల నొప్పులు, మూత్రపిండ వ్యాధి బాధితుల సంఖ్య పెరుగుతోంది. అధిక రక్తపోటుతో(హైబీపీ) పక్షవాతం బారిన పడుతున్నారు. గతేడాది తెలంగాణ రాష్ట్రానికి చెందిన 20 మంది గల్ఫ్‌లో బ్రెయిన్ డెడ్ అయినట్లు గణాంకాలు వెల్లడిస్తున్నాయి. 2023 డిసెంబరు 7వ తేదీ తర్వాత మృతి చెందిన కార్మికుల కుటుంబాలకు ప్రభుత్వం రూ.5 లక్షల చొప్పున అందిస్తోంది. ఈ ఏడాది మార్చి వరకు రాష్ట్రానికి చెందిన 169 మంది మృతి చెందినట్లుగా గుర్తించగా అందులో 70 మందికి పైగా ఉమ్మడి జిల్లావాసులే కావడం గమనార్హం. మొత్తం మృతుల్లో 50 శాతం అనారోగ్య బాధితులేనని తెలుస్తోంది.

## పాలిటెక్నిక్ అభివృద్ధికి అంగీకరించిన ముఖ్యమంత్రి

- తీరనున్న అద్దె భవనాల ఇబ్బందులు
- కృతజ్ఞతలు తెలిపిన శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి



**ఈ మీడియా ,సెప్టెంబర్ 23, వనపర్తి బ్యూరో :**
వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రిఎనుముల రేవంత్ రెడ్డి ని కలిసి నియోజకవర్గ పరిధిలోని పలు గురుకుల పాఠశాలలకు సొంత భవనాలు లేక విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్న విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్లడంతో అందుకు సానుకూలంగా స్పందించిన ఆయనవనపర్తి లోని విద్యాసంస్థలన్నింటినికి సొంత భవనాల నిర్మాణానికి అనుమతులు ఇస్తూ అధికారులకు ఆదేశాలు జారీ చేశారని ఎమ్మెల్యే తెలిపారు. వనపర్తి పట్టణంలోని పాలిటెక్నిక్ కళాశాల పునరుద్ధరణపాలిటెక్నిక్ కళాశాల వెనుక గల వసతి గృహాలఅభివృద్ధిపెద్దమందడి మండలం వెల్టూరు గ్రామంలో కొనసాగుతున్న మహాత్మ జ్యోతిరావు పూలేబాలికల గురుకుల పాఠశాల సొంత భవన నిర్మాణానికివనపర్తి మండలం కడుకుంట్ల గ్రామంలో కొనసాగుతున్న మహాత్మా జ్యోతిబాపూలే బాలుర గురుకుల పాఠశాల సొంత భవన నిర్మానంతాత్కాలిక భవనాల్లో కొనసాగుతున్న మైనారిటీ రెసిడెన్షియల్ బాలికల పాఠశాల సొంత భవన నిర్మాణానికిమైనారిటీ బాలుర రెసిడెన్షియల్ పాఠశాల సొంత భవన నిర్మాణాలకు త్వరలోనే %+ఉ% లు జారీ కానున్నట్లు ఆయన తెలిపారు.

## నిజామాబాద్ జిల్లా కేంద్రంలో భారీ చోరీ

- వరుస దొంగతనాలతో భయాందోళనలో జనం



**టి మీడియా, సెప్టెంబర్ 23,నిజామాబాద్:**
జిల్లా కేంద్రంలోని ఐదవ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో భారీ చోరీ జరిగింది. తాళం వేసిన ఇంటిని టార్గెట్ చేసుకున్న దుండగులు ఇంటి యజమానులు బయటకు వెళ్లి తిరిగి వచ్చేలోపు బీరువాలో ఉన్న బంగారు నగలు దోచుకు వెళ్లారు. నాగారం ప్రాంతంలోని బ్రాహ్మణ కాలనీలో నివాసం ఉండే పవన్ శర్మ అనే వ్యక్తి సోమవారం సాయంత్రం ఇంటికి తాళం వేసి పూజలు చేసేందుకు బయటకు వెళ్లాడు. రాత్రి ఆయన తిరిగి వచ్చే లోపు ఇంటి తాళం ధ్వంసం చేసి ఇంట్లోని వస్తువులన్నీ చిందరవందరగా పడి ఉండడంతో అనుమానం కలిగి పోలీసులకు సమాచారం ఇచ్చారు. విషయం తెలుసుకున్న నార్త్ రూరల్ సీఐ శ్రీనివాస్ ఘటన స్థలానికి వెళ్లి పరిశీలించారు. ఇంట్లోని బీరువా ధ్వంసం చేసి ఉండడంతో అందులో ఉన్న 30 తులాల బంగారు నగలు చోరీకి గురైనట్లుగా బాధితుడు పోలీసులతో తెలిపాడు. చోరీ జరిగిన తీరును పరిశీలించిన సీఐ ఆధారాలు సేకరించేందుకు క్లూస్ టీం ను రప్పించారు. చోరీ విషయం తెలియడంతో నిజామాబాద్ సీసీఎస్ ఏసీపీ నాగేంద్రచారి ఘటనా స్థలానికి వెళ్లి చోరీ జరిగిన తీరును పరిశీలించారు. బాధితుని ఫిర్యాదు మేరకు ఐదవ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు నిర్వహిస్తున్నారు.

**ఐదు రోజుల వ్యవధిలో రెండు భారీ చోరీలు**
నగరంలోని ఐదో టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గత ఐదు రోజుల వ్యవధిలో రెండు భారీ చోరీలు జరగడం పోలీసులకు సవాలుగా మారినట్లు స్థానికులు చర్చించుకుంటున్నారు. ఈనెల 18వ తేదీన సహా పహాడి ప్రాంతంలోని ఓ ఇంట్లో సైతం దుండగులు కిటికి గ్రిల్ తొలగించి ఇంట్లోని పది తులాల బంగారు నగలతో పాటు సుమారు పది లక్షల వరకు కరెన్సీ నోట్లు ఎత్తుకుపోయిన విషయం తెలిసిందే. ఐదు రోజుల క్రితం జరిగిన చోరీలో దర్యాప్తు నిర్వహిస్తున్నట్లు పోలీసులు తెలిపినప్పటికి అందులో ఇంకా ఎలాంటి పురోగతి రాలేద సమాచారం.

## బస్తా యూరియా ఇవ్వలేని పాలకులు

- సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి రమేష్




**టీ మీడియా ,సెప్టెంబర్ 23,వనపర్తి బ్యూరో :**
అన్నం పెట్టే రైతుకు బస్తా యూరియా ఇవ్వలేని పాలకులు దేశాన్ని ఏలటం రైతుల దురదృష్టకరమని సిపిఐ వనపర్తి నియోజకవర్గ కార్యదర్శి రమేష్ విమర్శించారు. మంగళవారం జిల్లాలో యూరియా కొరతకు నిరసనగా వనపర్తి ఎమ్మార్వో ఆఫీస్ ముందు సిపిఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. రైతుకు యూరియా వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎమ్మార్వో రమేష్ రెడ్డికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షుడు పృథ్వినాదం అధ్యక్షతన జరిగిన సభ జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రాష్ట్రాలకు యూరియా సరఫరా చేయాల్సిన బాధ్యత కేంద్రానిదే అన్నారు. తెలంగాణ అడిగిన యూరియా ఇచ్చి ఉంటే రైతులకుఇన్ని కష్టాలు వచ్చేవి కావన్నారు. వరి పంటకు రెండో విడత యూరియా వేసే సమయం దాటి పోతోందన్నారు. సకాలంలో వేయకపోతే దిగుబడి తగ్గుతుందన్నారు.. రైతులు ఉచితంగా యూరియా ఇమ్మనటం లేదనిడబ్బులు పట్టుకొని క్యూలో ఉదయం నుంచి రాత్రి వరకు నిలబడ్డా ఇవ్వకపోవడం కేంద్రపాలకుల నిర్లక్ష్యానికి పరాకాష్ట అన్నారు. సుమారు 45 రోజుల నుంచి పిఎసిఎస్ లు, ప్రైవేట్ డీలర్ల వద్ద బస్తా యూరియా కోసం క్యూ లైన్ లో పనులు వదులుకొని తిండి తిప్పలు లేకుండా పంపిణీ కేంద్రాల చుట్టూ రైతులు తిరుగుతున్నారన్నారు. కేంద్రం తెలంగాణ జిల్లాలో గణపురం గోపాల్పేట అమరచింత ఆత్మకూరు పానగల్లు అన్నిచోట్ల రైతులు రోడ్ ఎక్కుతున్నా పాలకుల్లో చలనం లేదన్నారు. టోకెన్లు ఇచ్చిన 15 రోజులకు కూడా యూరియా ఇవ్వటం లేదన్నారు. ఇదిగో వస్తుంది అదిగో వస్తుందని చెప్పడం తప్ప యూరియా పూర్తిస్థాయిలో రైతులకు అందించింది లేదన్నారు. యూరియా కొరత తీర్చకుంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు. జిల్లా కార్యవర్గ సభ్యులు కళావతమ్మ, శ్రీరామ్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు జే. చంద్రయ్య, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పృథ్వినాదం, వనపర్తి పట్టణ సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ, మాజీ సహాయ కార్యదర్శి ఎర్రకురుమయ్య, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు చిన్న కురుమయ్య, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు మహేష్,ఎన్ఎఫ్ఐ డబ్ల్యు పట్టణ కన్వీనర్ జయమ్మ, కో కన్వీనర్ శిరీష, వంశీ, జ్యోతి, సుప్రియ, బాలస్వామి, రాములు తదితరులు పాల్గొన్నారు.

## దసరా పండగ వేళ కల్తీ మాయ

- రంపం పొట్టుతో పసుపు పొడి



**టి మీడియా, సెప్టెంబర్ 23. హైదరాబాద్ బ్యూరో :**
అసలే దసరా నవరాత్రులు, దీనికి తోడు బతుకమ్మ పండగ. ఈ పర్వదినాల అన్నీరోజులూ ప్రతి ఇంట్లోనూ పొయ్యి వెలుగుతూనే ఉంటుంది. ప్రతిరోజూ ఏదో ఒక వంటకం చేస్తూ కుటుంబ మొత్తం పండగ సంతోషంలో ఉంటారు. దీంతో చాలా మంది నిత్యావసరాల కోసం మార్కెట్లకు వెళతారు. అక్కడ పప్పు, పాలు, నూనె, పిండి, పసుపు, కారం ఇవన్నీ కొంటూ ఉంటారు. దాదాపు ఇవి లేనిదే ప్రతి ఇంట్లో రోజు అనేది గడవదు. పండుగ పూట కూడా ఇవే వస్తువులను వాడుతాం. అసలు పండగ అంటేనే పిండివంటలు. పిండివంటలు ఉంటేనే పండుగ. ఇది మన తెలంగాణలో ఒక సంప్రదాయంగా మారిపోయింది. అయితే ఈ నిత్యావసరాల మాటునే కల్తీ ప్రమాదమూ పొంచి ఉండే అవకాశం ఉంది. వినియోగదారుల అవసరాలను ఆసరా చేసుకుని కొందరు కల్తీరాయళ్లు కల్తీ ఆహార పదార్థాలను అంటగడుతుంటారు. కానీ కొన్ని జాగ్రత్తలు పాటిస్తే కల్తీ అయిన పదార్థాలను ఈజీగా గుర్తుపట్టేయొచ్చని నిపుణులు అంటున్నారు.

**పప్పును పట్టుకోవచ్చు**
వినియోగదారులను మోసం చేసేందుకు కొందరు వ్యాపారులు కల్తీకి పాల్పడుతుంటారు. కంది, పెసర, మినుము లాంటి పప్పులను కల్తీ చేస్తుంటారు. ఆ పప్పు దినుసులను కల్తీ చేయడానికి నూనె పూస్తుంటారు. కేసరి పప్పునకు మెటానిల్? ఎల్లో రంగు కలుపుతుంటారు. కేసరి పప్పును మాత్రం భూతద్దం సాయంతో గుర్తిస్తే మాత్రం కల్తీని గుర్తించవచ్చు. పరీక్ష నాళికలో కొద్దిగా పప్పును తీసుకొని అందులో నీటిని కలపాలి. వాటికి 5 మి.లీ. గాఢ హైడ్రోక్లోరిక్? ఆమ్లం కలిపి 10 నిమిషాల తర్వాత పరిశీలిస్తే అది గులాబీ రంగులోకి మారుతుంది. అప్పుడు అది కల్తీ అయినట్లు లెక్క.

**మిరప పొడిలో ఇటుక పొడి**
మిరప పొడిని కూడా కొందరు వ్యాపారులు కల్తీ చేస్తున్నారు. ఎరుపు రంగు కోసం ఇటుక పొడి వంటివి అందులో కలుపుతున్నారు. ఈ కల్తీని ఎలా గుర్తించాలంటే కొద్దిగా కల్తీ చేసిన మిరపపొడిని తీసుకొని నీటిలో వేసినపుడు ఇటుక పొడి నీటి అడుగున చేరుతుంది. రంగు సైతం మారిపోతుందంటే అనుమానించాల్సిందేనని నిపుణులు చెబుతున్నారు.

**గంజిపొడి, బియ్యం పిండి**
తెల్లగా ఉండే గోధుమ పిండిలో గంజి పొడి, బియ్యం పిండి, సుద్దపొడి కలిపే ప్రమాదం ఉంది. దీన్ని గుర్తించాలంటే మాత్రం కొద్దిగా గోధుమ పిండిని పరీక్ష నాళికలో తీసుకొని 5 మి.లీ. హైడ్రోక్లోరిక్? ఆమ్లం కలిపితే దట్టమైన పొగలు వస్తాయి. ఇలా వస్తున్నాయంటే అదీ కల్తీ అయినట్లు లెక్క. తూకంలో ఎక్కువ బరువు వచ్చేందుకు గోధుమ, ఇతర పిండిలో సుద్దపొడిని వాడుతుంటారు.

**నూనె రంగు మారుతోంది :**
కల్తీ నూనెను కనిపెట్టాలంటే పరీక్ష నాళికలో కొద్దిగా నూనె తీసుకుని 5 మి.లీ. గాఢ హైడ్రో క్లోరిక్? ఆమ్లం, కాస్త చక్కెర కలిపితే అడుగున గులాబీ లేదా ఎరుపు రంగు ఏర్పడుతుంది. అలా ఏర్పడితే అది నాసిరకం అని భావించాలి.

**రంపం పొట్టుతో పసుపు కల్తీ**
రంపం పొట్టు, మెటానిల్? ఎల్లో రంగు వాడి పసుపును కల్తీ చేస్తుంటారు కొందరు కేటుగాళ్లు. పరీక్ష నాళికలో కొద్దిగా పసుపును తీసుకొని, దానికి నీటిని కలిపి కొద్దిగా హైడ్రోక్లోరిక్? ఆమ్లం కలుపుతారు. గాఢమైన పసుపు రంగు వస్తే అది నకిలీది అని గుర్తించాలి.

## తిరుమల సాలకట్ల బ్రహ్మోత్సవాలు

- భక్తులకు 16 రకాల ప్రత్యేక వంటకాలు



**టి మీడియా, సెప్టెంబర్ 23,తిరుమల**
బ్రహ్మోత్సవాల సందర్భంగా శ్రీవారి దర్శనానికి వచ్చే భక్తులకు టీటీడీ ఈ ఏడాది ప్రత్యేకంగా 16 రకాల వంటకాలు పంపిణీ చేయనుంది. వాహన సేవల కోసం మాడ వీధుల్లోని మూలల్లో వేచి ఉండే భక్తులకు 45 నిమిషాల వ్యవధిలో 35000 మందికి రీఫిల్లింగ్ ద్వారా దర్శనం కల్పించేలా ఏర్పాట్లు చేసింది. మాడ వీధుల బయట ఉండేవారు వీక్షించేందుకు వీలుగా 36 ఎల్ఈడీ స్క్రీన్‌లను ఏర్పాటు చేసింది. సామాన్యులకు ఇబ్బంది లేకుండా ప్రివిలేజ్ దర్శనాలను రద్దు చేసింది. ఈ నెల 24 నుంచి అక్టోబరు 2 వరకు జరగనున్న బ్రహ్మోత్సవాలకు అన్ని ఏర్పాట్లూ పూర్తి చేసినట్లు టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరి తెలిపారు.

**భక్తులకు అందుబాటులో పలు రకాల సేవలు:**
బ్రహ్మోత్సవాలు జరిగే 9 రోజులూ శ్రీవారి ఆలయంలో రూ.3.5 కోట్ల విలువైన 60 టన్నుల పుష్పాలు ఉపయోగిస్తారు. సాంస్కృతిక ప్రదర్శనల కోసం 29 రాష్ట్రాల నుంచి వచ్చిన 229 కళాబృందాలను రప్పించారు. 3,500 మంది శ్రీవారి సేవకులను అందుబాటులో ఉంచారు. కొండపైన ప్రతి 4 నిమిషాలకోసారి టీటీడీ, ప్రభుత్వ బస్సుల ద్వారా యాత్రికులను నిర్దేశిత ప్రాంతాలకు చేరవేస్తారు. నిఘా కోసం 3000 సీసీ కెమెరాలు అమర్చారు. 2000 మంది టీటీడీ సెక్యూరిటీ, 4,700 మంది పోలీసులు, 450 మంది సీనియర్ అధికారులతో భద్రతను కల్పిస్తున్నారు. వెంగమాంబ అన్నప్రసాద కేంద్రంలో ఉదయం 8 నుంచి రాత్రి 11 గంటల వరకూ అన్నప్రసాదం పంపిణీ చేస్తారు. రోజూ 8 లక్షల లడ్డూలను భక్తులకు అందుబాటులో ఉంచుతారు. ప్రతి 100 మీటర్లకు ఒకటి చొప్పున 10 సమాచార కేంద్రాలు ఏర్పాటు చేశారు. గతంలో ఉన్న 10 వాహనాలకు ఇవి అదనం. పారిశుద్ధ్యం నిర్వహణకు ప్రత్యేక యాప్: తిరుమలలో పారిశుద్ధ్య నిర్వహణకు ప్రత్యేక యాప్‌ను అందుబాటులోకి తీసుకొచ్చారు. పారిశుద్ధ్య విధులు పర్యవేక్షించే అధికారులు, పనిచేసే సిబ్బందిని అందులో మ్యాపింగ్ చేస్తారు. భక్తుల ఫీడ్‌బ్యాక్‌నూ దీని ద్వారా తెలుసుకుంటారు. సాధారణంగా రద్దీ సమయాల్లో రోజుకు దాదాపు 20000 చెప్పులను భక్తులు ఎక్కడపడితే పడేస్తున్నారు. ఈ సమస్యను నివారించేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. భక్తులు వారి చెప్పులను కౌంటర్ల వద్ద అప్పగిస్తే క్యూఆర్ కోడ్ ఉన్న స్లిప్‌ను సిబ్బంది ఇస్తారు. అందులో ఉన్న నంబరు ఆధారంగా భక్తులు తమ చెప్పులను మళ్లీ తీసుకోవచ్చు. ఈ పద్ధతి వల్ల చెప్పులు ఎక్కడపడితే అక్కడ కాకుండా నిర్దేశిత చోట్లనే ఉంటున్నాయి. సమస్య 90 శాతం వరకూ పరిష్కారమైంది. అదే విధంగా పార్కింగ్ సమస్యలను కూడా తొలగించడానికి ఆస్ట్రేలియాలో విజయవంతమైన స్మార్ట్ పార్కింగ్‌ను బ్రహ్మోత్సవాల తర్వాత అమల్లోకి తీసుకురానున్నారు. అనూహ్య రద్దీని పక్కాగా అధిగమిస్తాం: అనూహ్య రద్దీని అధిగమించేందుకు తిరుమలలోని మఠాల నుంచీ 60 శాతం గదులు తీసుకున్నామని టీటీడీ అడిషనల్ ఈవో వెంకయ్య చౌదరి. ప్రివిలేజ్ దర్శనాలు రద్దు చేశామని ఇంక సామాన్య భక్తులకు ఇబ్బందులు లేకుండా దర్శనం కల్పించడంతో పాటు సౌకర్యాలు, వసతులు అందించేందుకు పక్కా కార్యాచరణను రూపొందించుకున్నామని అన్నారు. ఉభయ దేవేరులతో మలయప్పస్వామి వారు దాదాపు 16 వాహనాల్లో మాడవీధుల్లో విహరిస్తూ లక్షల మంది భక్తులకు దర్శనమిస్తారమని అలానే పరోక్షంగా టీవీ ఛానళ్ల ద్వారా కోట్ల మంది దర్శించుకుంటారమని తెలిపారు. సూక్ష్మస్థాయి ప్రణాళికలను సిద్ధం చేసి అమలు చేస్తున్నామని ఇప్పటికే అదనంగా మౌలిక సదుపాయాలు, కాటేజీలు, యాత్రికుల వసతి సౌకర్యాలు అందుబాటులోకి వచ్చాయమని వెంకయ్య చౌదరి వెల్లడించారు.

## ఆటో నడుపుతూ దివ్యాంగ మహిళ జీవనం

- కూతురి చదువు కోసం నిరంతర శ్రమ!



**టి మీడియా, సెప్టెంబర్ 23,ఫరీదాబాద్**
హర్?కేశ్ ?నగర్? కాలనీకి చెందిన సోనియా(37) తన కాలు సరిగ్గా లేనందున నిలబడలేరు అయినా సరే కుటుంబం కోసం ఆటో నడుపుతూ కష్టపడుతున్నారు. కుటుంబాన్ని పోషించే తన భర్త మాదకద్రవ్యాలకు బానిస అవడం వల్ల వారి ఆర్థిక పరిస్థితి ఆందోళనకరంగా మారింది. దీంతో సోనియా ఈ నిర్ణయం తీసుకోవాల్సి వచ్చింది. ప్రస్తుతం సమాజంలో పురుషులకు దీటుగా రోడ్లపై ఆటో నడుపుతూ వచ్చిన ఆదాయంతో కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. ఆమెకు 13 ఏళ్ల కుమార్తె ఉంది. ఆమెను చదివించడం కోసం కూడా డబ్బులు కూడాబెట్టాల్సి వస్తోంది. అయితే తన కుటుంబాన్ని పోషించుకోవడానికి పడుతున్న కష్టాల గురించి సోనియా ఈటీవీ భారత్? ప్రతినిధితో మాట్లాడారు. నా తండ్రి చిన్న తనంలోనే చనిపోయారు. అమ్మా నేను కలిసి దిల్లీ నుంచి ఫరీదాబాద్?కు వచ్చాం. 15 సంవత్సరాల క్రితం నాకు అనిల్? అనే వ్యక్తితో వివాహం జరిగింది. నాకు ఒక కూతురు జన్మించింది. క్రమంగా కుటుంబ ఖర్చుల పెరగడం మొదలైంది. నా భర్త నిరక్షరాస్యుడు, చదువుకోలేదు. అందుకే అతను క్లీనింగ్ పని చేస్తున్నారు. అయన సంపాదనతో మా కుటుంబం మనుగడ సాగించలేకపోయింది. దానికితోడు నా భర్త డ్రగ్స్?కు బానిసయ్యారు. దాంతో ఇంట్లో గొడవలు ప్రారంభమయ్యాయి. ఓ వైపు నా కుమార్తె చదువుకు డబ్బుల లేక ఇబ్బందులు ఎదుర్కొన్నాను. వీటన్నింటికీ ప్రత్యామ్నాయంగా ఇక నేనే డబ్బు సంపాదించాలని అందుకు ఆటో నడపాలని నిర్ణయించుకున్నాను.

**సోనియా, ఆటో డ్రైవర్**

ఏదో ఒక రోజు దేవుడు తన కష్టాలను తొలగిస్తాడని నమ్ముతూ పని చేసుకుంటున్నానని సోనియా చెబుతున్నారు. కుటుంబ అవసరాల కోసం ఆటో నడుపుతున్నప్పుడు తనకు చాలా మంది నుంచి మద్దతు లభించిందని ఆమె తెలిపారు. అందుకు ట్రాఫిక్? పోలీసులు కూడా తనని ప్రశంసించారని తెలిపారు. తాను ఒక దివ్యాంగురాలు అయినప్పటికీ ఆటో నడుపుతూ ఎంతో మంది ఉద్యోగులను వారి గమ్యస్థానాలకు చేర్చానని చెప్పారు. తనకు దివ్యాంగురాలిగా సర్టిఫికేట్? ఉన్నా ప్రభుత్వం నుంచి ఎటువంటి సహాయం, పింఛన్? అందలేదని వాపోయారు. ప్రభుత్వం స్పందించి తనకు పింఛన్? మంజూరు చేయావల్సిందిగా సోనియా ప్రభుత్వాన్ని కోరారు. అది తన కుటుంబ ఆర్థిక పరిస్థితికి ఎంతో సాయపడుతుందని తెలిపారు.

**ప్రభుత్వం స్పందించి తనకు సాయం చేయాలి!**

సోనియా పట్టుదలను చూసిన కొంతమంది ఆమెను ప్రశంసించారు. వైకల్యం ఉన్నప్పటికీ, సోనియా తన ఇంటిని పోషించుకోవడానికి ఆటో నడుపుతున్నారని, ప్రభుత్వం తమకు సాధ్యమైనంత సహాయం అందించాలని తన ఆటోలో ప్రయాణించిన ఓ ప్యాసింజర్? అన్నారు. మరో ప్యాసింజర్? మాట్లాడుతూ, ఒక మహిళ పురుషుడిలాగే కష్టపడి పనిచేయడం మంచి విషయమని, వైకల్యం ఉన్నప్పటికీ ఆమె రిక్షా నడపడం, కష్టపడి పనిచేయడం ఎంతో మందికి ఆదర్శమని చెప్పారు. తన కుమార్తెను చదివించడం కోసం కష్టపడుతున్న సోనియాకు ప్రభుత్వం సాయం అందించాలని కోరారు.



## డీలర్ల జీవితాలతో చెలగాటమాడటం దుర్మార్గం


- మాజీ మంత్రి హరీశ్‌రావు

**టి మీడియా, సెప్టెంబర్ 23, హైదరాబాద్ :**
నెలల తరబడి రేషన్ కమీషన్ చెల్లించకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రేషన్ డీలర్ల జీవితాలతో చెలగాటం ఆడటం దుర్మార్గం అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. పేదలకు రేషన్ బియ్యం పంపిణీ చేస్తూ, వారి ఆకలి తీర్చుతున్న రేషన్‌డీలర్లకు.. కాంగ్రెస్, బిజేపీ ప్రభుత్వాల తీరుతో పస్తులుండే పరిస్థితి రావడం శోచనీయం అని పేర్కొన్నారు. రేషన్ బియ్యం పంపిణీకి సంబంధించిన కమిషన్ అందక వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కుంటుంటే ఈ ప్రభుత్వం మొద్దు నిద్ర నటిస్తుండటం దారుణం. అభయహస్తం పేరిట విడుదల చేసిన ఎన్నికల మేనిఫెస్టోలో రేషన్ డీలర్లకు రూ. 5 వేల గౌరవ వేతనంతో పాటు కమిషన్ పెంపు చేస్తామని ప్రకటించారు. అధికారంలోకి వచ్చి 22 నెలలు అవుతున్నా ఇప్పటికీ అతీగతీ లేదు. ఎన్నికల ముందు అబద్ధపు హామీలతో నమ్మించి, ఇప్పుడు నట్టేట ముంచారు. మాటలు తప్ప చేతలులేని కోతల ప్రభుత్వం ఇది అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు.

బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో (08.08.2023) సచివాలయానికి రేషన్ డీలర్లను ఆహ్వానించి వారి సమస్యలను విని పరిష్కరించాం. మెట్రిక్ టన్నుకు ఇచ్చే కమిషన్‌ను రూ. 900 నుంచి రూ. 1400లకు పెంచినం. ప్రభుత్వంపై రూ. 139 కోట్ల అదనపు భారం పడుతున్నా రేషన్ డీలర్ల సంతోషం కోసం కేసీఆర్ నిర్ణయం తీసుకున్నారు. 2014లో మెట్రిక్ టన్నుకు రూ. 200లుగా ఉన్న కమిషన్‌ను రూ. 1400లకు పెంచామని పేర్కొన్నారు.

17 వేలకు పైగా ఉన్న రేషన్ డీలర్ల ముఖాల్లో చిరునవ్వులు నింపినం. కమిషన్ చెల్లించడమే కాదు, కరోనా సమయంలో సేవలందిస్తూ మరణించిన 100 మంది డీలర్ల వారసులకు కారుణ్య నియామకం కింద డీలర్షిప్ మంజూరు చేసినం. రేషన్ డీలర్‌షిప్ వయో పరిమితిని 40 నుంచి 50 ఏళ్లకు పెంచినం. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన హామీని సైతం అమలు చేయకుండా రేషన్ డీలర్ల పాలిట శకునిలా వ్యవహరిస్తున్నది. రేషన్ డీలర్లకు బతుకమ్మ, దసరా, దీపావళి పండుగల సంబురాన్ని లేకుండా చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దుర్మార్గ వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నాం. ఆరు నెలలుగా పెండింగ్‌లో ఉన్న కేంద్ర ప్రభుత్వ కమిషన్, రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన సెప్టెంబర్ కమిషన్‌ను వెంటనే విడుదల చేయాలని కోరుతున్నాం. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పినట్లు రూ. 5 వేల గౌరవ వేతనం, కమిషన్ పెంపు ప్రకటించాలని బిఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నాం అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

## యూత్ కాంగ్రెస్ కార్యాలయం ప్రారంభం




**టీ మీడియా సెప్టెంబరు 23 పెబ్బేరు:**
అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పరమయ్య సాయిరెడ్డి ఆ ద ్ వ ం ్ య ం ల ో మంగళవారంపెబ్బేర్ మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి ఓపె నింగ్ చేసిన వనపర్తి జిల్లా యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వాకిటి ఆదిత్య పాల్గొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్నవారు యూత్ కాంగ్రెస్ డిస్టిక్ వైస్ ప్రెసిడెంట్ దివాకర్ డిస్టిక్ జనరల్ సెక్రెటరీ శివకుమార్ గాంధీలి మణిదీప్ అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ కార్యవర్గం పెబ్బేర్ మండల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజేష్ పెబ్బేర్ మండల్ యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ అనిల్, సోషల్ మీడియా కన్వీనర్ ప్రకాష్ శ్రీరంగాపురం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గంగాధర్ యాదవ్ శ్రీరంగాపూర్ మండల సోషల్ మీడియా కన్వీనర్ సోప్పరి రమేష్,గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పెబ్బేర్ యూత్ కాంగ్రెస్ సభ్యులు వినోద్ శ్రీరామ్ వరప్రసాద్ నరేష్ పురుషోత్తం ప్రవీణ్ ఇమ్రాన్ యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అన్ని రకాల వైద్య సేవలు

- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**టీమీడియా, సెప్టెంబర్ 23, వనపర్తి బ్యూరో :**

ప్రజలకు అన్ని రకాల వైద్య సేవలు నాణ్యతతో అందించడంతో పాటు వైద్య శాఖకు సంబంధించిన ఫ్లాగ్ షిప్ ప్రోగ్రాం లు జిల్లాలో పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. మంగళవారం ఎన్ఐసీ హాల్లో జిల్లా కలెక్టర్ వైద్య శాఖపై సమీక్ష నిర్వహించారు. సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు నిర్వహిస్తున్న స్వస్త్ నారి సశక్త్ పరివార్ కార్యక్రమం పై సమీక్ష నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వారిగా ఇప్పటి వరకు ఎంత మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు, స్పెషలిస్ట్ వైద్యులు ఎవరెవరు వచ్చారు అనే వివరాలను అడిగారు. స్వస్త్ నారి సశక్త్ పరివార్ కార్యక్రమంలో భాగంగా ఇప్పటి వరకు 10వేల పైచిలుకు వరకు పిల్లలు, మహిళలు ప్రత్యేక వైద్య పరీక్షలకు హాజరు అయ్యారని, రోజుకో స్పెషలిస్ట్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి హాజరై వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు జిల్లా వైద్య అధికారి సమాధానం ఇచ్చారు.



స్పెషలిస్ట్ డాక్టర్ వచ్చే ముందు రోజు ప్రజలకు సమాచారం ఇచ్చి వైద్య పరీక్షలను సద్వినియోగం చేసుకునే విధంగా చూడాలని కలెక్టర్ సూచించారు. వనపర్తి హెల్త్ పోర్టల్ లో రోగుల వివరాలు నిక్షిప్తం చేసి వారికి సంక్షిప్త సందేశం వెళ్ళే విధంగా వారి సరైన వాట్సప్ నెంబర్లు పోర్టల్ లో నమోదు చేయాలని సూచించారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు విధిగా ఆభా కార్డు రిజిస్ట్రేషన్ చేయించాలని సూచించారు. జిల్లాలో ఈ సంవత్సరం 63 డెంగ్యూ కేసులు నమోదు అయ్యాయని, డెంగ్యూ వచ్చిన ప్రాంతంలో ప్రత్యేక దృష్టి పెట్టి ఎంపీడీఓ, మున్సిపల్ అధికారుల సహకారంతో పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించి వైద్య పరీక్షలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో గర్భిణులకు ఎ.ఎన్.సి రిజిస్ట్రేషన్ శాతం పెంచాలని అదేవిధంగా 5వ ఎ.ఎన్.సి. చెకప్ సైతం నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. చిన్న పిల్లలకు ఇమ్యూనైజేషన్ కార్యక్రమం పకడ్బందీగా నిర్వహించాలని, సమయానుసారం పిల్లలకు, గర్భిణులకు ఇవ్వాల్సిన రోగనిరోధక టీకాలు ఇచ్చే కార్యక్రమం సజావుగా నిర్వహించాలన్నారు. ఏ ఒక్క పిల్లలు వ్యాక్సినేషన్ కు దూరం కాకుండా చూసుకోవాలని ఆదేశించారు.

## శస్త్ర చికిత్స ద్వారా పిల్లలకు కొత్త జీవితం..

- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి..

**టీమీడియా, సెప్టెంబర్ 23, వనపర్తి :**



పుట్టుకతో వచ్చే హృద్రోగాలను ముందుగానే గుర్తించి, సమయానికి శస్త్రచికిత్స చేయించడం ద్వారా పిల్లలకు కొత్త జీవితం ఇవ్వవచ్చని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభిఅన్నారు. మంగళవారం వనపర్తి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సమావేశ మందిరంలో సత్య సాయి హాస్పిటల్స్(సిద్దిపేట జిల్లా) సహకారంతో ఆర్ బి ఎస్ కే వైద్యాధికారుల ద్వారా గుర్తించిన కాంజెనిటల్ హార్ట్ డిసీజెస్ (పుట్టుకతో వచ్చే హృద్రోగ సమస్యలు)పై ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని జిల్లా కలెక్టర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఆర్.బి.ఎస్. కె సిబ్బంది హృద్రోగ సమస్యలు ఉన్న పిల్లలను గుర్తించి వైద్యం చేయించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. తల్లిదండ్రులు ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలను తప్పకుండా వినియోగించుకోవాలని సూచించారు. ఈ వైద్య శిబిరంలో 36 మంది పిల్లలకు హృద్రోగ పరీక్షలు నిర్వహించగా, వారిలో 15 మందికి హృదయ శస్త్రచికిత్స అవసరమని వైద్యులు గుర్తించారు. వీరికి త్వరలోనే సిద్ధిపేట జిల్లా సత్యసాయి హాస్పిటల్లో ఉచిత శస్త్రచికిత్సలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా శ్రీనివాసులు, జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ సాయినాథ్ రెడ్డి, డాక్టర్ పరిమళ, రాష్ట్రీయ బాల స్వస్థ కార్యక్రమం వైద్యాధికారులు, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సొంతింటి కల నిజమైంది

**టీ మీడియా, సెప్టెంబరు 23, పెబ్బేరు:**



కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇంటి బేస్మెంట్ పూర్తి చేసుకున్నందుకు లక్ష రూపాయలు అకౌంట్ లో పడినందుకు సంతోషాన్ని వ్యక్తపరిచిన దేవరపల్లి శ్యామల భర్త దేవరపల్లి శాంతయ్య మేము చాలా సంవత్సరాల నుంచి సౌడు మట్టి గోడల ఇంట్లో ఉంటూ నేను నా భార్య నా కొడుకు, నా కూతురు ఉంటున్నాం ఎప్పుడు ఈ పాత ఇల్లు కూలిపోతుందో అనే భయంతో ఇన్ని సంవత్సరాలుగా మేము బ్రతుకుతూ ఉన్నాము. బిఆర్ఎస్ ప్రభుత్వంలో డబుల్ బెడ్ రూము కావాలని మేము అడిగాము కానీ వాళ్ళు మా పరిస్థితి ని అర్థం చేసుకోలేదు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక కూలిపోవడానికి సిద్ధంగా ఉన్న మా పాత ఇండ్లను చూసి మాలాంటి వాళ్లకు ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చి మా కుటుంబాన్ని ఆదుకున్నందుకు కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## రెండవ రోజు గాయత్రి మాత అవతారం

**టీ మీడియా సెప్టెంబరు 23 పెబ్బేరు :**



చౌడేశ్వరి దేవి ఆలయంలో మంగళవారం పెబ్బేరు తొగటవీర క్షత్రియుల సేవా సంఘం ఆధ్వర్యంలో దేవి నవరాత్రి ఉత్సవంలో భాగంగా రెండవ రోజు సకల విద్యలకు ఆదిదేవత గాయత్రి దేవి అలంకరణలో అమ్మవారు మనకు దర్శనమిచ్చారు ఇట్టి పూజా కార్యక్రమంలో పాల్గొన్న దంపతులు పెద్దికోట్ల ఈశ్వరయ్య దంపతులు బలపాల సుధాకర్ దంపతులు, బలపాల రమేష్ దంపతుల రంగం అజయ్ దంపతులు రంగం మధు దంపతులు ఇ పూజా కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది ఇట్టి పూజా కార్యక్రమంలో పాల్గొన్న దంపతులకు గాయత్రీ దేవి అమ్మవారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని మనస్ఫూర్తిగా కమిటీ తరఫున కోరుకుంటున్నాము ఈ కార్యక్రమంలో తోగుట వీర క్షత్రియ సేవా సంఘం సభ్యులు మహిళలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## దసరాకు ఊరెళ్తున్నారా భద్రం

- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్

**టీ మీడియా ,సెప్టెంబర్ 23, వనపర్తి బ్యూరో :**



దసరాకు ఊరెళ్లేవారు జాగ్రత్త. సీసీటీవీ కెమెరాల పనితీరును పరిశీలించండి. మీ సమాచారం స్థానిక పోలీస్టేషన్లో ఇవ్వండి. విలువైన వస్తువులను బ్యాంకు లాకర్లో పెట్టడం మంచిదని ఇంటి తాళాలు మీతో పాటే తీసుకెళ్లండని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ అన్నారు. ఎక్కువ రోజులు ఊరెళ్లేవారు స్థానిక పోలీస్ స్టేషన్ లో సమాచారమివ్వండిఇంటి తాళాలు పూలకుండీలు, షఉ రాక్స్, డోర్ మ్యాట్స్ కింద పెట్టొద్దులి ఇంటి తాళాలు, విలువైన వస్తువులను మీ వెంటే తీసుకెళ్లండి వాహనాలను ఇంటి ఆవరణలో పార్క్ చేయండివాహనాల డిక్కీల్లో విలువైన వస్తువులను పెట్టకండిలి పని మనుషులు ఉంటే రోజూ వాకిలి ఊడ్చుమని చెప్పాలిఇంటి డోర్కు సెంట్రల్ లాకింగ్ సిస్టంను ఏర్పాటు చేసుకోండిసీసీ కెమెరాలను ఆన్లైన్ ద్వారా తరచూ పరిశీలించండి. కనపడకుండా ఇంటి లోపల రహస్య ప్రదేశంలో పెట్టండిఊరేళ్తున్న విషయాన్ని సోషల్ మీడియాలో పోస్ట్ చేయొద్దులి కొత్త వ్యక్తుల కదలికలను గుర్తిస్తే తక్షణమే 100 డయల్ చేసి సమాచారం ఇవ్వండి. పోలీసులతో సమన్వయం ద్వారా చోరీల నియంత్రణ సులభం అవుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు.



## మాల్స్‌పై ఉన్న ప్రేమ చిరు వ్యాపారులపై ఎందుకు లేదు?

- అఖిలపక్ష ఐక్యవేదిక

**టీ మీడియా సెప్టెంబర్ 23 వనపర్తి బ్యూరో :**

వేల కోట్ల నిధులు వచ్చాయి అంటున్నారు కొన్ని వార్డులలో రోడ్లే లేవు ఎందుకు? టఫ్ ఐ డి సి నిధులను ఎంత ఖర్చు చేశారు? మిగులు ఎంత? వెంటనే మిగిలిపోయిన రోడ్లను పూర్తి చేయాలని డిమాండ్ చేసిన ఐక్యవేదిక. మంగళవారం ఉదయం మున్సిపాలిటీలో కమిషనర్ ను కలిసి అఖిలపక్ష ఐక్యవేదిక వినతిపత్రం సమర్పిస్తూ, పలు ప్రశ్నలు సంధిస్తూ వాటిపై చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది. ముఖ్యంగా వనపర్తి లోని షాపింగ్ మాల్స్ ముందు ఎలాంటి పార్కింగ్ సౌకర్యం లేకుండా ఎలా పర్మిషన్ ఇచ్చారని వాటిపై కలెక్టర్ కు పలుమార్లు ఫిర్యాదు చేయడం జరిగిందని, దానికి మున్సిపల్ కమిషనర్ సమాధానం ఇస్తూ వెంటనే చర్యలు తీసుకుంటామని మాకు లేఖ పంపడం జరిగిందని ఆరు నెలలు అవుతున్నా కూడా చర్యలు తీసుకోలేదని, వెంటనే చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది.

అలాగే వనపర్తి పట్టణంలో టఫ్ ఐడిసి నిధులు పక్కదారు పట్టిస్తున్నారని చాలా కాలనీలలో (2,4,6,8,9,12,13,30) వార్డులలో సమస్యలు అలాగే ఉన్నాయని వర్షం పడితే రోడ్లన్నీ బురదమయం అవుతున్నాయని మిగిలిన డబ్బులను రోడ్లు, డ్రైనేజీలు వేయాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐక్యవేదిక అధ్యక్షుడు డాక్టర్ సతీష్ యాదవ్ తో పాటు, వెంకటేశ్వర్లు, గౌనికాడి యాదయ్య బొడ్డుపల్లి సతీష్, రామస్వామి, కురుమూర్తి, కొత్త గొల్ల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆయుధాలు అప్పగించాలి..

**టి మీడియా, సెప్టెంబర్ 23 హైదరాబాద్**

సాయుధ పోరాటానికి తాత్కాలిక విరమణ ప్రకటించాలని తమ పార్టీ నిర్ణయించుకుంటున్నదని లేఖ రాసిన మావోయిస్టు సీనియర్ నేత మల్లోజుల వేణుగోపాల్ అలియాస్ భూపతిపై మావోయిస్టు కేంద్ర కమిటీ చర్యలు తీసుకుంది. అతడిని ద్రోహిగా ప్రకటించడంతోపాటు, ఆయన వద్ద ఉన్న ఆయుధాలను వెంటనే పార్టీకి అప్పగించాలని ఆదేశించింది. లేనట్లయితే వాటిని పీపుల్స్ గొరిల్లా ఆర్మీ స్వాధీనం చేసుకుంటుందని హెచ్చరించింది. ఆయుధాలు వదిలేసేందుకు సిద్ధంగా ఉన్నామంటూ కేంద్ర కమిటీ అధికార ప్రతినిధి హోదాలో అభయ్ పేరుతో మల్లోజుల వేణుగోపాల్ ఇటీవల లేక విడుదల చేసిన విషయం తెలిసిందే.

ఆ ప్రకటనను తప్పుబట్టిన కేంద్ర కమిటీ, పార్టీపై మల్లోజుల వేణుగోపాల్ తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించింది. కాల్పుల విరమణ, శాంతి చర్చలపై అతడి ప్రకటనను ఖండించింది. లొంగిపోయేందుకే ఇలాంటి ప్రకటనలు చేస్తున్నారని పేర్కొంది. మావోయిస్టు నేత మల్లోజుల కోటేశ్వరరావు అలియాస్ కిషన్‌జీకి వేణుగోపాలరావు తమ్ముడు అవుతారు.

సాయుధ పోరాటాన్ని తాత్కాలికంగా విరమిస్తం..

మారిన ప్రపంచ, దేశ పరిస్థితుల దృష్ట్యా.. ఆయుధాలను విడిచిపెట్టి ప్రధాన స్రవంతిలో చేరాలని ప్రధాని, కేంద్ర హోం శాఖ మంత్రి, సీనియర్ పోలీస్ అధికారులు నిరం తరం చేసిన అభ్యర్థనల దృష్ట్యా తమ పార్టీ ఆయుధాలను వదులు కోవాలని నిర్ణయించుకుంటున్నదని ఆ పార్టీ నేత అభయ్ పేరుతో ఈ నెల 16న ఒక లేఖ విడుదలైన విషయం తెలిసిందే. సాయుధ పోరాటానికి తాత్కాలిక విరమణ ప్రకటించాలని తమ పార్టీ నిర్ణయించుకుంటున్నదని అందులో పేర్కొన్నారు. భవిష్యత్తులో ప్రజా సమస్యలపై అన్ని రాజకీయ పార్టీలు, పోరాడుతున్న సంస్థలతో వీలైనంత వరకు కలిసి పోరాడుతామని వివరించారు. ఈ అంశంపై కేంద్ర హోం శాఖ మంత్రితో లేదా ఆయన నియమించిన వ్యక్తులతో లేదా ప్రతినిధులతో చర్చలు జరిపేందుకు సిద్ధంగా ఉన్నట్టు తెలిపారు. మారిన తమ పార్టీ అభిప్రాయం గురించి పార్టీకి తెలియజేయడం తమ బాధ్యత అని, పార్టీలో ఈ అంశాన్ని అంగీకరించేవారు లేదా వ్యతిరేకించేవారు చర్చల్లో అంగీకరించి పాల్గొనే సహచరుల నుంచి ఒక ప్రతినిధి బృందాన్ని ఏర్పాటు చేయనున్నట్టు వివరించారు. ప్రస్తుతం తమతో అందుబాటులో ఉన్న పరిమిత క్యాడర్, కొంతమంది నాయకత్వ సహచరులు ఈ కొత్త విధానాన్ని పూర్తిగా ఏకీభవిస్తున్నట్టు తెలిపారు. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో పనిచేస్తున్న సహచరులతో, జైల్లో ఉన్న సభ్యులతో సంప్రదించేందుకు నెలరోజుల గడువు ఇస్తూ 'సీజ్ ఫైర్' చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ విషయంపై ప్రభుత్వంతో వీడియోకాల్ ద్వారా తమ అభిప్రాయాలను పంచుకునేందుకు కూడా తమ పార్టీ సిద్ధంగా ఉన్నట్టు తెలిపారు. అయితే, మావోయిస్టు పార్టీలో మారిన ఈ విధానం సంచలం సృష్టిస్తున్నది. మావోయిస్టు పార్టీ సుప్రీం లీడర్ బసవరాజు మృతి తరువాత ఇటీవల కొత్త నాయకత్వంలో భాగంగా ఆయన స్థానంలో తిప్పిరి తిరుపతిని ప్రధాన కార్యదర్శిగా ఎంచుకున్న నేపథ్యంలో ఈ లేఖ విడుదల అవ్వడం మరింత సంచలనం కలిగిస్తున్నది. అంతేకాకుండా, ఎన్నడూ లేని విధంగా మావోయిస్టు నేత (అజ్ఞాత నేత) ఫొటోతో ఆ పార్టీ లేఖను విడుదల చేయడం దేశంలోని మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో చర్చనీయాంశంగా మారింది. మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ ప్రతినిధి అభయ్ పేరుతో వచ్చిన ఈ లేఖ మంగళవారం సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొట్టింది.

ప్రధాని, కేంద్ర హోంశాఖ మంత్రి, మావోయిస్టు ఉద్యమ ప్రభావిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, హోంశాఖ మంత్రులు శాంతిచర్చల పట్ల అనుకూలమైన వైఖరిని అవలంబించిన పాలక, అన్ని ప్రతిపక్ష పార్టీల నాయకులు, శాంతి కమిటీ సభ్యులు, జర్నలిస్టులు, ప్రజల ముందు మావోయిస్టు పార్టీ తన మారిన వైఖరిని స్పష్టంచేస్తున్నట్టు ఆ లేఖలో పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో శాంతిచర్చలకు తమ పార్టీ



సిద్ధంగా ఉన్నదని ఈ ఏడాది మార్చి చివరి వారం నుంచి విజ్ఞప్తి చేస్తున్నట్టు మావోయిస్టు పార్టీ తెలిపింది. ఇదే ప్రతిపాదనపై మే 10న మావోయిస్టు పార్టీ ప్రతినిధి అభయ్ పేరుతో పత్రికా ప్రకటన విడుదల చేసినట్టు తాజా లేఖలోనూ మావోయిస్టులు తెలిపారు. అందులో తమ పార్టీ ఆయుధాలను వదులుకుంటున్నట్టు ప్రస్తావించారని పేర్కొన్నారు. అదే విధంగా ప్రభుత్వానికి కాల్పుల విరమణ సైతం ప్రతిపాదించినట్టు వివరించారు. ఈ ముఖ్యమైన అంశంపై తమ పార్టీ నాయకత్వ, సహచరులతో సంప్రదించడానికి ఒక నెల రోజుల సమయం కావాలని కోరుతున్నట్టు పేర్కొన్నారు. కానీ, కేంద్ర ప్రభుత్వం ఈ విషయంలో స్పందించకపోగా.. గత ఏడాది జనవరి నుంచి వేలాది సంఖ్యలో జరుపుతున్న సైనిక దాడిని తీవ్రతరం చేసింది. వేలాదిమంది సాయుధ పోలీస్ బలగాలను మోహరించి చుట్టుముట్టి నిర్మూలన దాడి జరిపింది. ఇందులో భాగంగానే ఈ ఏడాది మే 21న మాడ్ ఏరియాలోని గుండెకోట్ సమీపంలో జరిగిన భీకరదాడిలో ధైర్యంగా ప్రతిఘటించిన తమ పార్టీ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావు అలియాస్ బసవరాజుతోపాటు 28 మంది కేంద్ర కమిటీ సభ్యులు, సహచరులు, వారి భద్రతా సిబ్బంది అమరులైనట్టు పేర్కొన్నారు. గతంలో జరిగిన శాంతిచర్చల ప్రక్రియను సగంలో వదిలి వేయకుండా అభయ్ ఆలోచనలకు అనుగుణంగా శాంతి చర్చలను ముందుకు తీసుకువెళ్లాలని ఈ నిర్ణయం తీసుకుంటున్నట్టు, ఇందుకోసమే ఈ పత్రికా ప్రకటన విడుదల చేస్తున్నట్టు వెల్లడించారు. తమ పార్టీ ప్రధాన కార్యదర్శి చొరవతో ప్రారంభమైన శాంతి చర్చల ప్రక్రియను ముందుకు తీసుకెళ్తున్నట్టు పేర్కొన్నారు.



## దేవి శరన్నవరాత్రులు

- అమ్మవారిని దర్శించుకున్నడాక్టర్ పూరి సురేష్ రెడ్డి

**టీ మీడియా సెప్టెంబర్ 23 వనపర్తి బ్యూరో :**

వనపర్తి పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం నందు దేవి శరన్నవరాత్రులు సందర్భంగా అమ్మవారిని దర్శించుకున్న శ్రీ వాసవి సేవా సమితి వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు డాక్టర్ పూరి సురేష్ శెట్టి ఈ సందర్భంగా పూరి సురేష్ శెట్టి మాట్లాడుతూ వనపర్తి పట్టణ నూతన అధ్యక్షునిగా ఎన్నికైనటువంటి బచ్చు రావు వారికి కార్యవర్గం మరియు సీనియర్ ఆర్యవైశ్య నాయకులు సపోర్ట్ చేసి ఎలాంటి సమస్యలు రాకుండా తొమ్మిది రోజులు అందరూ సర్దుకుపోయి విజయం గా విజయం సాధించాలని కోరుకుంటున్నాను ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు బచ్చు రాము జిల్లా ఆర్యవైశ్య మహాసభ గౌరవ అధ్యక్షులు పూరి బాలరాజు పట్టణ మహిళా సంఘం అధ్యక్షురాలు వసంత మారం బా లిశ్వరయ్య దేవరాజు గోవర్ధన్ చిన్ని సురేష్ గారా రామలింగం ల గిశెట్టి అశోక్ కండే బుచ్చయ్య ఆనంద్ నవీన్ ప్రవీణ్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## సమస్యల పరిష్కరించాలని ఆమరణ నిరాహార దీక్ష

**టీ మీడియా, సెప్టెంబర్ 23, నార్నూర్ :** ముప్పై పడకల హాస్పిటల్‌లో సదుపాయలతో పాటు వైద్యులు, సిబ్బందిని నియమించాలని కోరుతూ బిజెపి మండల అధ్యక్షుడు బిక్కు రాథోడ్ ఆమరణ నిరాహార దీక్ష చేపట్టామని తెలిపారు. మంగళవారం ఆదిలాబాద్ జిల్లా నార్నూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ హాస్పిటల్ ఎదుట అమరణ నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఏజెన్సీ ప్రాంతమైన నార్నూర్, గాదిగూడ మండల మారుమూల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందాలనే ఉద్దేశంతో బీఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో ముప్పై పడకల దవాఖానను ప్రారంభించిందన్నారు. నేటికీ కనీస సౌకర్యాలు, వైద్య సిబ్బంది కొరత ఉండడంతో అత్యవసర సమయంలో వైద్యం కోసం ఆదిలాబాద్ రిమ్స్, ఉట్నూర్ ప్రభుత్వ హాస్పిటల్ వెళ్లాల్సి వస్తుందన్నారు. సుమారు 80 కిలోమీటర్ల దూర ప్రయాణంలో సకాలంలో వైద్యం అందక మార్గమధ్యంలో ఎన్నో ప్రణాలు కోల్పోయిర సంఘటనలు ఉన్నాయన్నారు. సమస్య పరిష్కారం అయ్యేవరకు దీక్ష చేపట్టనున్నట్లు స్పష్టం చేశారు. విషయం తెలిసిన నార్నూర్ సీఐ ప్రభాకర్, ఎస్సై అఖిల్, పోలీస్ సిబ్బంది అక్కడికి చేరుకొని దీక్ష విరమించుకోవాలని సముదాయించిన.. వినకపోవడంతో వారిని అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. కార్యక్రమంలో నాయకులు ప్రకాష్, దేవిదాస్, రాజు, శ్రీకాంత్, శ్రీధర్ తదితరులున్నారు.

# గనుల రాయల్టీ ప్రైవేటుకు

- వసూళ్లను దక్కించుకున్న ఎఎంఆర్
- రూ.1130 కోట్లకు టెండర్



**టీ మీడియా, సెప్టెంబర్ 23, ఒంగోలు బ్యూరో :** రాష్ట్ర ప్రభుత్వం పిపిపి పద్దతుల్లో పరుగులు పడుతోంది. మెడికల్ కళాశాలలను ప్రైవేటుకు అప్పగించడంపై రాష్ట్ర వ్యాప్తంగా వ్యతిరేకత వ్యక్తమవుతున్న విషయం తెలిసిందే. తాజాగా, గనుల శాఖ నిర్వహించే కీలక బాధ్యతలను కూడా ప్రైవేటుకు అప్పగించాలని నిర్ణయించినట్లు తెలిసింది. దీనిలో భాగంగా గ్రానైట్ గనులకు సంబంధిచిన రాయల్టీ వసూళ్లను ప్రైవేటుకు అప్పగించింది. ప్రస్తుతానికి గ్రానైట్‌కు సంబంధించే ఈ నిర్ణయం తీసుకున్నప్పటికీ , రాన్నున రోజుల ఇతర తవ్వకాలకు కూడా విస్తరించే అవకాశం ఉందని సమాచారం. ప్రపంచ ప్రఖ్యాతిగడించిన ప్రకాశం జిల్లా చీమకుర్తితోపాటు బాపట్ల జిల్లాలోని బల్లికురవ ప్రాంత గ్రానైట్ క్వారీలనుంచి రాయల్టీ వసూలు చేసుకునే బాధ్యతను ఏఎంఆర్ ఇండియా లిమిటెడ్ కంపెనీ దక్కించుకుంది. . రాయల్టీ టెండర్లను రాష్ట్ర ప్రభుత్వం ఆహ్వానించగా ఏఎంఆర్ సంస్థ రెండేళ్లకుగానూ రూ.1130 కోట్లతో టెండరు దక్కించుకుంది. ఇక వీరికి ఎంత ఆదాయం వస్తుందనేవారి వసూళ్లను బట్టి ఉంటుంది. ప్రభుత్వానికి చెల్లించాల్సిన మొత్తం పోగా మిగిలేదంతా వారి లాభం కిందనే ఉండనుంది. అక్టోబరు నుంచీ ఈ సంస్థ రాయల్టీ వసూళ్లను చేపట్టనుంది. ఇప్పటిదాకా గనుల లీజులు, తనిఖీలు, పర్యవేక్షణ, మొదలు రాయల్టీ వసూలు చేయడం వరకు అన్ని బాధ్యతలు మైనింగ్ శాఖ చూసేది. కీలకమైన రాయల్టీ వసూళ్ల ప్రైవేటుకు అప్పగించడంతో క్రమేణా ఇతర పనుల నుండి కూడా ఆ శాఖను తప్పించే అవకాశం ఉందని భావిస్తున్నారు. రాయల్టీ వసూలు చేయడం ద్వారా గ్రానైట్ ఉత్పత్తి, నాణ్యత తదితర విషయాలపై మైనింగ్ శాఖకు నియంత్రణ ఉండేదని, భవిష్యత్తులో అటువంటిదేమి ఉండదన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

### ఎన్ని క్వారీలు?:

చీమకుర్తి ప్రాంతంలో గెలాక్సీగ్రానైట్ ఉంది. విదేశాలకు ఎగుమతి అవుతోంది. ఇక్కడ 42 క్వారీలున్నాయి. చిన్నాపెద్ద క్వారీలు కలిపి నెలకు 25 వేల క్యూబిక్‌మీటర్లకుపైగానే రాయి వస్తోంది. బల్లికురవ వద్ద కూడా 20కిపైగా ఉన్నాయి. 10 నుంచీ 15 వేల క్యూబిక్ మీటర్లు రాయి వస్తోంది. సంతమాగులూరు మండలం గురిజేపల్లి వద్ద మరో 10వేల క్యూబిక్‌మీటర్లురాయి తీస్తారు. అంతా కలిపి నెలకు 50వేల క్యూబిక్‌మీటర్లు రాయి వస్తోంది. రాయి సైజును బట్టి ప్రస్తుతం రాయల్టీ రూ.3 వేల నుంచీ రూ.6500 వరకూ ఉంటుంది. ఏటా రాయల్టీ రూపంలో రూ.450 కోట్లు వరకూ వసూలవుతోంది. ఇప్పుడు ఎఎంఆర్ సంస్థ 1130 కోట్లరూపాయలకు రెండు సంవత్సరాల కోసం టెండర్ దక్కించుకుంది. అంటే రెండు సంవత్సరాల్లో అంతకన్నా ఎక్కువ మొత్తాన్ని ఆ సంస్థ వసూలు చేయాల్సిఉంది. దీరతో రాయల్టీ వసూళ్లకోసం ఆ సంస్థ ఎటువంటి విధానాలు అమలు చేస్తుందన్నది చర్చనీయాంశంగా మారింది. భవిష్యత్‌లోఅంతా ఈ సంస్థల చేతుల్లోకి వెళ్లినా వెళ్ళచ్చనే చర్చ సాగుతోంది. అటు మైనింగు అధికారుల్లోనూ రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం ఆందోళనగానే ఉంది. ఏం జరుగుతుందోచూడాలనే భావనలో అధికారులున్నారు. తమ పాత్ర రానున్న కాలంలో ఎలా ఉంటుందోకూడా తెలియదని ఓ మైనింగు అధికారి వ్యాఖ్యానించారు.

### నష్టదాయకంగా ఉంటే ఫ్యాక్టరీలు బంద్‌చేస్తాం-యజమానులు

రాష్ట్రప్రభుత్వం తీసుకువచ్చిన విధానం వల్ల తమకు నష్టదాయకంగా ఉంటే ఫ్యాక్టరీలను మూసేస్తామని చీమకుర్తి ప్రాంత గ్రానైట్ పాలిషింగు యజమానులు చెబుతున్నారు. ప్రభుత్వం హఠాత్తుగా ప్రవేటుకు అప్పగించడంపై శనివారం నాడు చీమకుర్తి సమీపంలోని రామతీర్థంలో ఫ్యాక్టరీల యజమానులు భేటీ అయ్యారు. ప్రవేటు సంస్థ కార్యకలాపాలు తమకు నష్టం కలిగిస్తే రాయి కొనుగోళ్లతోపాటు ఫ్యాక్టరీలను కూడా మూసేస్తామని నిర్ణయించారు. ఎలా వసూళ్లు చేస్తారు? ఇపుడున్న దానికంటే ఎక్కువ వసూళ్లు ఉంటే నష్టపోతామని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రవేటు సంస్థ కార్యకపాలాలు మొదలయ్యాక పరిస్థితిని బట్టి తుది నిర్ణయం తీసుకుంటామని చెబుతున్నారు.